


18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 27 డిసెంబర్ 2024 పేజీలు 9



## నకిలీ మీ సేవాలను నమ్మవద్దు

▶▶ నకిలీ మీ సేవా వెబ్‌సైట్ నోటిఫికేషన్‌లను ఏమాత్రం నమ్మవద్దు : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో, మేజర్ న్యూస్ః హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంనుంచి కొత్తగా మీ సేవా కేంద్రాల ఏర్పాటుకోసం వెబ్‌సైట్‌లో ఏలాంటి అధికారిక నోటిఫికేషన్ ప్రకటనను విడుదల చేయలేదని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. కొంత మంది అనధికార వ్యక్తులు "కొత్త మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం" అనే పేరుతో నకిలీ ప్రకటనను సృష్టించారని,మీసేవాతెలంగాణ డాట్ ఇన్ అనే పేరుతో నకిలీ వెబ్‌సైట్‌ను ప్రారంభించబడిందని, ఈ వెబ్‌సైట్ తమ అధికారిక మీ సేవ వెబ్‌సైట్ కు ప్రతిరూపంగా ఉందని,వారు కొత్త మీ సేవ కేంద్రాల కేటాయింపులకోసం డిపాజిట్లు సేకరిస్తున్నారని,ఇలాంటి నకిలీ వెబ్‌సైట్‌పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ప్రజలు నకిలీ ప్రకటనలు,వెబ్‌సైట్‌లను ఏమాత్రం నమ్మవద్దని,జిల్లా పరిపాలనద్వారా మాత్రమే జారీచేయబడిన అధికారిక సమాచారాన్ని అనుసరించగలరని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేకంగా జారీచేసిన ప్రకటనలో కోరారు.

## జనవరి 3న ఫీజుల ముట్టడికి సిద్ధంగా ఉండాలి....

▶▶ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లు, ఆర్డీవో, ఎంఆర్‌ఓ ఆఫీసుల ముట్టడి ▶▶ మూడేళ్లుగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు లేవు ▶▶ రూ.7000 కోట్ల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి ▶▶ విద్యాశాఖకు మంత్రి లేక అస్తవ్యస్తంగా మారింది ▶▶ కాంట్రాక్టర్ల చెల్లింపులు, ఫీజుల చెల్లింపులపై శ్వేత పత్రం విడుదల చేయాలి ▶▶ స్కాలర్షిప్లను రూ. 5500 నుండి 20వేలకు పెంచాలి ▶▶ 16 లక్షల 70 వేల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి ▶▶ హాస్టల్స్ కు సొంతభవనాలు నిర్మించాలి, ఆకస్మిక సందర్శన చేయాలి ▶▶ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ, జనవరి 3న రాష్ట్రవ్యాప్తంగా చలో కలెక్టరేట్లు, ఆర్డీవో ,ఎంఆర్ఓ ఆఫీసులను ముట్టడించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు నిచ్చారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన బిసి విద్యార్థుల కోర్ కమిటీ సమావేశంలో మిగతా 2లో

## ఘనంగా సీపీఐ వందేండ్ల పండుగ

▶▶ దేశ ప్రజల అభ్యున్నతికి పోరాడిన పార్టీ సీపీఐ ▶▶ సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి




హయత్ నగర్, మేజర్ న్యూస్: సోషలిస్టు సమాజం కోసం, పీడిత వర్గాల అభ్యున్నతి కోసం సమ సమాజ నిర్మాణానికి 1925, డిసెంబర్ 26 న ఉత్తరప్రదేశ్ కాన్పూర్ పట్టణంలో కొద్ది మందితో ఏర్పడ్డ వామ పక్ష ఎర్రజెండా పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ నేటికీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ అబ్దుల్లాపూర్?మెట్ మండల సమితి ఆధ్వర్యంలో పెద్ద అంబర్?పేట్ నగరంలో వేలాది మంది కార్యకర్తలతో నేషనల్ హైవేపై ర్యాలీ చేసి భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, సీపీఐ జాతీయ సమితి సభ్యులు మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ పల్లా వెంక రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి భారతీయుని అభ్యున్నతి కోసం పోరాడుతున్న నిజమైన భారత రాజకీయ విప్లవ పార్టీ సిపిఐ అని కొనియాడారు. మిగతా 2లో




## మౌలిక వసతుల కల్పనకు కృషి

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. గురువారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి రాజీవ్ గృహకల్పలోని మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని రాజీవ్ గృహకల్ప సముదాయాలలో నెలకొని ఉన్న మౌలిక వసతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, ఇందులో భాగంగానే గత మూడు రోజుల క్రితం డి.పోచంపల్లి రాజీవ్ గృహకల్పకు బస్సు సౌకర్యం ఏర్పాటుతోపాటు మౌలిక వసతులను పూర్తి చేస్తామని తెలియజేశారు. త్వరలోనే బాచుపల్లి రాజీవ్ గృహకల్ప లోని మౌలిక వసతుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 3న ఫీజుల ముట్టడికి సిద్ధంగా ఉండాలి ...

***మొదటిపేజీ తరువాయి...*** ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్ కృష్ణయ్య ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల 75 వేల మంది విద్యార్థుల ఫీజు బకాయిలను మూడేళ్లుగా ప్రభుత్వాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్న బకాయిలు చెల్లింపులకు ముందుకు రాకపోవడం దురదృష్టకరమన్నారు. కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం, విద్యార్థుల ఫీజుల బకాయిలు ఎందుకు చెల్లించడం లేదంటూ ఆయన ప్రశ్నించారు. విద్య, వైద్యం రాజ్యాంగం ప్రకారం ఉచితంగా ఇవ్వాలని కోరారు. ఫీజులు కట్టక విద్యార్థుల సర్టిఫికెట్లను కళాశాలల యాజమాన్యాలు ఇవ్వడం లేదని తెలిపారు. దీంతో వారి విదేశీ చదువులు, ఉద్యోగాలు ఆగిపోతున్నాయని ఆవేదన చెందారు. హాల్ టికెట్లు ఇవ్వక కాలేజీల యాజమాన్యాలతో విద్యార్థులు గొడవలు పడుతున్నారని చెప్పారు. గతంలో యాజమాన్యాలు విద్యాసంస్థలను బందు చేస్తే ,తాను మాట్లాడి తెరిపించిన విషయాన్ని ప్రభుత్వం మరువకూడదని గుర్తు చేశారు. కర్ణాటక, ఏపీ రాష్ట్రాల మాదిరిగా స్కాలర్షిప్లను తెలంగాణలో రూ. 5500 నుండి 20 వేలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఫీజులను రెండు విడుదలగానైన విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టర్ల చెల్లింపులు, విద్యార్థుల చెల్లింపులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా విద్యార్థులు ధర్నాలు, రాస్తారోకాలు చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఉద్యమం ఉధృతం అయితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని హితవు పలికారు. జనవరి 3న చేపట్టే ముట్టడికి ప్రభుత్వం దిగి రాకుంటే మంత్రులు, ఎమ్మెల్యేలు ,ఎంపీలను గేరావ్ చేస్తామని హెచ్చరించారు. ఈ ముట్టడిలో విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా పాల్గొని ప్రభుత్వం మెడలు వంచాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వేముల రామకృష్ణ మాట్లాడుతూ ... ఫీజుల బకాయిలు విడుదల చేయలేని ప్రభుత్వం విజయోత్సవాలంటూ ఊరేగడం సిగ్గుచేటు అన్నారు. ఫీజుల రియంబర్స్మెంట్ ఎత్తివేతకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆవేదన చెందారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్సుకు సొంతభవనాలు నిర్మించాలని, మంత్రులు, ఎమ్మెల్యేలు హాస్టల్స్ ను ఆకస్మికంగా సందర్శించి భోజనాలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు విద్యార్థులంతా ఆఫీసుల ముట్టడికి సిద్ధంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముట్టడి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు నీల వెంకటేష్, జిల్లపల్లి అంజి, రఘుపతి ,రాందేవ్, చంద్రశేఖర్, రాజేందర్, రామకోటి, వీరన్న ,ఉమేష్ ,రమేష్ ,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సీపీఐ వందేండ్ల పండుగ

***మొదటిపేజీ తరువాయి...*** నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణలో భూమి, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సుమారు 4500 మంది కమ్యూనిస్టు నాయకులు ఆత్మబలి దానాలు చేసి, సుమారు పది లక్షల వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని, ఘనమైన చరిత్ర కలిగిన సంఘటన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని గుర్తు చేశారు. తెలంగాణలో అన్ని వాపక్ష పార్టీల ఐక్యతతో అధికారం చేపట్టే ఆవశ్యకత ఉందన్నారు. ఇండ్లు లేని నిరుపేదల కోసం సీపీఐ పార్టీ నిర్వహిస్తున్న భూ పోరాటాలు విజయవంతం కావాలని, తెలంగాణ వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు దక్కాలని రేవంత్ సర్కారు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని, తెలంగాణ సాధనలో అమరులైన కుటుంబ సభ్యులను ఆదుకోవాలని వాళ్లపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలని ప్రజా ప్రభుత్వం మరింత ప్రజలకు చేరువగా పరిపాలించాలని కోరారు. కార్యక్రమ సభాధ్యక్షులు ముత్యాల యాదిరెడ్డి, పబ్బతి లక్ష్మణ్ వ్యవహరించారు. కార్యక్రమంలలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ, జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ, ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు సీపీఐ సీనియర్ నాయకులు కొండిగారి రాములు, సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు సామిటి శేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, వేణుగోపాల్ చారి, కాటి అరుణ, పట్టినవనీత, కేతరాజు నరసింహ, తగిలి మధు, నరసింహ, దాసరి ప్రసాద్, పొన్నాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కోహిర్‌లో క్రిస్మస్ పండుగ వేడుకల్లో పాల్గొన్న నాంపల్లి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశ్విన్‌కుమార్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని బుధవారం సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలంలో జరిగిన క్రిస్మస్ పండుగ వేడుకల్లో నాంపల్లి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశ్విన్‌కుమార్ పాల్గొని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చర్చి నిర్వాహకులనుకల్సి వారికి క్రిస్మస్ పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా 10శాతం డిస్కౌంట్‌ను ప్రకటించిన మధుర్ స్వీట్స్ యాజమాన్యం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మాసబ్‌ట్యాంక్‌లోని ఎన్.ఎం.డి.సి. ప్రక్కనగల ప్రముఖ మిఠాయి దుకాణం అయిన మధుర్ స్వీట్ హౌస్ ఏర్పడి సరిగ్గా 30 ఏళ్లు అవుతున్న నేపథ్యంలో స్వీట్ హౌజ్ యాజమాన్యం ప్రత్యేకంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఈనెల 31వ తేదివరకు తమ దుకాణంలోని అన్ని రకాల మిఠాయిలమీద ప్రత్యేకంగా 10 శాతం డిస్కౌంట్‌ను ఇస్తున్నట్లు , ఈ అవకాశాన్ని వినియోగదారులందరు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం ఓ ప్రక టనలో తెలిపింది. తమ స్వీట్ హౌజ్‌లో ప్రత్యేకంగా నెయ్యితో తయారు చేసిన స్పెషల్ కలాఖన్,మోతిచూర్ లడ్డు,అజ్మీరి కలాఖన్ తదితర మిఠాయిలు అందుబాటులో ఉన్నాయని యాజమన్యంవారు తెలిపారు. తమ స్వీట్ హౌస్‌లో అన్ని రకాల స్వీట్స్‌పైన 10శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు,తమ స్వీట్ హౌస్‌లో ప్రత్యేక సమెసా అన్ని రకాల చాక్లెట్స్‌కూడ అందుబాటులో ఉన్నాయని స్వీట్ హౌజ్ యాజమాన్యం తెలిపింది.

## వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నేతలు



దుందిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం అభిమానులు పార్టీ శ్రేణులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రెష్ యాదవ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు వేం నరేంద్ర రెడ్డిని శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జగదీశ్వర్ గౌడ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సలహాదారు వేం. నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం శేరిలింగంపల్లి నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ వేం. నరేందర్ రెడ్డి నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ పోలీస్‌ద్వారా ట్రాఫిక్ నకిలీ ఆన్‌లైన్ ఈ -చాలన్ డిస్కౌంట్‌ను నమ్మవద్దు- నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ పి.విశ్వనాథ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అన్ని రకాల వాహనాలమీద పెండింగ్ చాలన్లు ఉన్న వాహనాలపై తెలంగాణ పోలీస్ శాఖ ప్రత్యేక డిస్కౌంట్‌ను ప్రకటించిందంటూ నకిలీ ఆన్‌లైన్‌లో తగిన ప్రకటన వెబ్‌సైట్లలో చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో గురువారం నగర ట్రాఫిక్ అదనపు కమీషనర్ పి.విశ్వనాథ్ తీవ్రంగా స్పందించి, ఈ వార్తను ఖండించారు. ఈ సందర్భంగా ఆయన ట్రాఫిక్ తరపున జారీ చేసిన ఓ ప్రకటనలో నకిలీ ఆన్‌లైన్ ట్రాఫిక్ ఈ చాలన్ డిస్కౌంట్‌పై స్పందించి, అదంతా బోగస్‌అని,ఇలాంటి వాటిని ఏమాత్రం వాహనదారులు నమ్మవద్దని ఆయన తేల్చిచెప్పారు. నగరానికి చెందిన అన్ని రకాల వాహనారులు తమ వాహనాలమీదనున్న పెండింగ్ ఈ -చాలన్లమీద ఏమాత్ర డిస్కౌంట్‌ను తెలంగాణ పోలీస్ శాఖ ప్రకటించలేదని, ఈవిషయాన్ని వాహనాదారులు నకిలీ ఆన్‌లైన్ ప్రకటను ఏమాత్రం నమ్మవద్దని,ఒకవేళ ఆలాంటి ప్రకటనను జారీ చేసే ఉద్దేశ్యమే ఉంటే, నేరుగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రత్యేకంగా నోటిఫికేషన్ అధికారికంగా జారీ చేస్తోందని నగర అదనపు కమీషనర్ పి.విశ్వప్రసాద్ తెలిపారు.

## పోర్ట్‌ఫోలియోలో బిట్‌కాయిన్ ఆల్ట్‌కాయిన్‌లతో.... భారతీయ పెట్టుబడిదారులు 51.5%



మాదాపూర్,మేజర్ న్యూస్ : భారతదేశ అతిపెద్ద క్రిప్టో ఎక్స్ఛేంజీ అయిన కాయిన్‌డిసిఎక్స్, భారతీయ క్రిప్టో మార్కెట్ల డైనమిక్ పరిణామాలపై దృష్టి పెడుతూ 2024కి సంబంధించిన వార్షిక నివేదికను విడుదల చేసింది. దీర్ఘకాలిక వృద్ధి వ్యూహాలపై దృష్టి సారించడం, మహిళా మదుపరుల నుండి పెరిగిన భాగస్వామ్యం, చిన్న నగరాల్లో పెరుగుతున్న అనుసరణ సంచలనాత్మక ధోరణులతో మదుపరుల ప్రవర్తనలో గణనీయమైన మార్పును నివేదిక ప్రముఖంగా చాటిచెబుతుంది. ఇప్పుడు సగానికి పైగా మదుపరులు తమ పోర్ట్‌ఫోలియోలలో బిట్‌కాయిన్, ఆల్ట్ కాయిన్‌లను కలిగి ఉన్నారు. భారతీయ క్రిప్టో వ్యాపారులు ఎలా పరిపక్వం చెందుతున్నారు, వారి ఆస్తి కేటాయింపులో మరింత వ్యూహాత్మకంగా మారుతున్నారు, డిజిటల్ ఆస్తుల పరివర్తన సామర్థ్యాన్ని ఎలా స్వీకరించారో కాయిన్ డీసీఎక్స్ చాటిచెబుతోంది.

ఆల్వాల్ సర్కిల్ మచ్చబోల్లారం డివిజన్ గోపాల్ నగర్ లో ఏకలవ్య సొసైటీ కి చెందిన భవన నిర్మాణాని కి గురువారం మల్కాజ్ గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలనీ వాసులతో కలసి భూమిపూజలో పాల్గొన్నారు.






ఆల్వాల్ : ఆల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ లోని ప్రేయర్ చర్చ్ లో గురువారం ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి , మాజీ రైతు సహకారం సంఘం ఛైర్మెన్ దశమంత రెడ్డి తో కలసి పాల్గొన్నారు.



ఆల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ అంబేద్కర్ నగర్ కు చెందిన అమృత ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమం లో ,స్థానిక కార్పొరేటర్ సభితా అనిల్ కిషోర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో సయ్యద్ మోసిన్, జాంధార్, తాజా భాయ్, తదితరులు పాల్గొన్నారు.

# చెక్క తీగల తోలుబొమ్మలాట మోతె జగన్నాథం మృతి తీరని లోటు



## దక్కన్ హెరిటేజ్ అక్కడమి ట్రస్ట్ చైర్మన్ వేదకుమార్ మణికొండ

హైదరాబాద్/మేజర్ న్యూస్ : తెలంగాణలోని జనగామ జిల్లా అమ్మాపురంకు చెందిన ప్రముఖ కళాకారుడు మోతె జగన్నాథం ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేదకుమార్ మణికొండ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.గురువారం విడుదల చేసిన ప త్రికా ప్రకటనలో ఆయన పేర్కొంటూ "బొమ్మలోల్లు" అని ఆప్యాయంగా పిలుచుకునే మోతె జగన్నాథం, చెక్క తీగల తోలుబొమ్మలాట ద్వారా శతాబ్దాల నాటి కథా సంప్రదాయాన్ని పరిరక్షించడానికి అంకితమైన కళాకారుల బృందానికి నాయకత్వం వహించారని గుర్తు చేశారు.. వీరి ప్రదర్శనలు రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలకు, ప్రహ్లాద, రామదాసు కథలకు ప్రాణం పోశాయని, ఈ బృందం యొక్క కళానైపుణ్యం, తెలంగాణ ప్రాంతపు గొప్ప సాంస్కృతిక వారసత్వానికి ప్రాతినిధ్యం వహిస్తుందని. ప్రస్తుతం తెలంగాణలోని వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఒకే మోతె కుటుంబానికి చెందిన రెండు బృందాలు మాత్రమే మిగిలాయని వివారం వ్యక్తం చేశారు.జగన్నాథంతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వేదకుమార్ మణికొండ 2006లో ఢిల్లీలోని నేషనల్ మాన్యుస్క్రిప్ట్ మిషన్ తో జగన్నాథం బృందం తో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. వీరంతా కలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని 3 ప్రాంతాలలోని 11 జిల్లాల్లో పర్యటించారు. నేషనల్ మాన్యుస్క్రిప్ట్ మిషన్ అవేర్ నెస్ ప్రచారం జగన్నాథం బృందం తోలుబొమ్మలాట ప్రదర్శనలు విద్యా సంస్థలు మరియు ప్రజలలో సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ మరియు ప్రాముఖ్యతకు దోహదపడ్డాయి.వేదకుమార్ తో దేశంలో సాంస్కృతిక అవగాహనను పెంపొందించే జగన్నాథం చెక్క తీగల తోలుబొమ్మల బృందంతో అనేక వర్క్ షాప్ లు, ప్రదర్శనలు నిర్వహించారు.దశాబ్దాలుగా హైదరాబాద్ లో జరిగిన అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాల్లో ప్రదర్శనలు ఇప్పించాము . ప్రముఖ చలన చిత్ర నిర్మాత అజిత్ నాగ్ చెక్క తీగల తోలుబొమ్మలాటకు వారి ప్రత్యేక సాంస్కృతిక విలువను వర్ణించే "బొమ్మలోల్లు" అనే డాక్యుమెంటరీ చిత్రంలో జగన్నాథం జీవితం మరియు కళా రంగానికి ఆయన సేవలు చక్కగా తెలియపరిచారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సిఫార్సులతో సహ వేదకుమార్ యొక్క నిరంతర ప్రయత్నాల ద్వారా, జగన్నాథం అతని బృందం భారతదేశంలోని 12 కి పైగా రాష్ట్రాలలో ప్రదర్శనలు ఇస్తూ జాతీయ వేదికలపై గుర్తింపు పొందారు.దురదృష్టవశాత్తూ, చెక్క బొమ్మలాట (చెక్క తీగల తోలుబొమ్మలాట) ఇప్పుడు అంతరించిపోయే దశలో ఉంది, సామాజిక-ఆర్థిక సవాళ్ల కారణంగా యువతరం పరిమిత ఆసక్తిని చూపుతోంది. తెలంగాణ దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేదకుమార్ మణికొండ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని, తెలంగాణ రాష్ట్రానికి ఆయన చేసిన సంప్రదాయ సాంస్కృతిక రూపాన్ని గుర్తించాలని, అంతరించిపోతున్న ఈ సంప్రదాయాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ, ఈ కళను సజీవంగా ఉంచడంలో మిగిలిన కీలుబొమ్మల కుటుంబ కళాకారులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అంతరించిపోతున్న కళారూపాన్ని తిరిగి పూర్వ వైభవం తీసుకురావడానికి తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నాను అని తెలిపారు.జగన్నాథంకు పద్మశ్రీ దక్కేలా ప్రయత్నం జరుగుతున్న సందర్భంలో ఆయన ఆకస్మిక మృతి తీవ్రంగా కలిచి వేసిందన్నారు.కళారంగానికి ఆయన మృతి వల్ల ఏర్పడిన నష్టం పట్ల వేదకుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.మోతె జగన్నాథం కుటుంబానికి వేదకుమార్ మణికొండ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మైనార్టీల హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

## ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మైనార్టీలకు ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం హైదర్గూడా లోని ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆర్గనైజేషన్ ప్రతినిధులు మాజీ ఎంపీ అజీజ్ పాషా ఎం.ఏ.సిద్దిఖీలు ఇతర నేతలతో కలిసి మాట్లాడారు. 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైవేల వెంబడి 100 ఎకరాల వక్ఫ్ భూమిని శ్మశానవాటికలకు కేటాయిం చాలని ప్రభుత్వాన్ని కోరారు. పేద ముస్లింలకు 100 చదరపు గజాల వక్ఫ్ భూమి కేటాయించాలన్నారు. మొత్తం వక్ఫ్ భూమిని ఆక్రమ ణదారులు మాత్రమే విని యోగిస్తున్నారన్నారు. మైనారిటీ శాఖలన్నీ నిపుణులైన సిబ్బంది కొరతను ఎదుర్కొంటు న్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిక్లరేషన్ ను అమలు చేసి వక్ఫ్ బోర్డుకు న్యాయపరమైన అధికారాలు ఇవ్వాలన్నా రు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన రూ.5 లక్షల కోట్ల విలువైన వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షిం చాలన్నారు. 12 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సానా ఉల్లాఖాన్, మహమ్మద్ జాంగీర్, మునీర్, ఇనాయక్ ఆలీ బాక్రి, పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ ఎనిమిదో ఎడిషన్ షురూ



హైదరాబాద్,మేజర్ న్యూస్: ఎనిమిదో ఎడిషన్ తెలంగాణ స్టేట్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ గురువారం హైదరాబాద్ హుస్సేన్ సాగర్‌లో ఘనంగా ప్రారంభమైంది. రికార్డు స్థాయిలో 15 జిల్లాల నుంచి 131 మంది క్రీడాకారులు ఆరు విభాగాల్లో పోటీ పడుతున్నారు. తొలి రోజు ప్రతికూల వాతావరణంలోనూ హుస్సేన్ సాగర్ జలాల్లో సెయిలర్లు రంగు రంగుల బోట్లలో ట్రెయినింగ్, ప్రాక్టీస్ తో సందడి చేశారు. తెలంగాణ సెయిలింగ్ సంఘం, యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నిర్వహిస్తున్న ఈ టోర్నీ దేశంలోనే అతిపెద్ద చాంపియన్‌షిప్‌లలో ఒకటి.

ఇటీవలే తెలంగాణ సెయిలింగ్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సుహేమ్ షేక్ కృషితో గత 10 సంవత్సరాలలో 60 మందికి పైగా జాతీయ చాంపియన్లు, దాదాపు 275 పతకాలతో తెలంగాణ ముందంజలో అగ్రస్థానంలో ఉంది. అలాగే రాష్ట్ర స్థాయి చాంపియన్‌షిప్‌లను నిర్వహిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచింది. "ఈసారి 29ఈఆర్ స్కిఫ్, 420 డబుల్ హ్యాండర్స్ విభాగాలను జోడించడం తో అన్ని కేటగిరీల్లో ఈ ఏడాది రికార్డు ఎంట్రీలు నమోదయ్యాయి. తెలంగాణలో ప్రతిభావంతుల ను గుర్తించి తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నాం. చైనాలో జరిగే 2026 ఆసియా క్రీడలు, లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌పై దృష్టి సారించాం' అని సుహేమ్ షేక్ తెలిపారు. ఈ ఏడాది ఆతిథ్య రాష్ట్రంగా హర్యానాకు చెందిన ఆరుగురు సెయిలర్లు ఓపెన్ విభాగంలో పాల్గొంటున్నారు. బాలురలో హైదరాబాద్‌కు చెందిన గోవర్ధన్ పల్లార, రిజ్వాన్ మహ్మద్ టాప్ సీడ్‌లుగా నిలవగా, సబ్ జూనియర్ విభాగంలో రసూల్ పురాకు చెందిన అక్కాచెల్లెళ్లు దీక్షిత, లాహిరి కొమరవెల్లి స్వర్ణ పతక ఫేవరెట్లుగా బరిలో నిలిచారు. జాతీయ అగ్రశ్రేణి సెయిల్లరు అయిన గోవర్ధన్, దీక్షిత ఆసియా క్రీడలకు ముందు పెద్ద బోట్లలో జూనియర్ విభాగాల్లో ట్రయల్స్‌కు వెళ్లడానికి ముందు పోటీపడుతున్న చివరి సబ్-జూనియర్ విభాగం టోర్నీ ఇదే కావడం గమనార్హం. జాతీయ సబ్ జూనియర్ విభాగంలో దీక్షిత, గోవర్ధన్ నం.1, నం.2 ర్యాంకర్లుగా ఉన్నారు. కాగా, మాన్య రెడ్డి, శ్రవణ్ కత్రావత్ జూనియర్ క్లాస్‌లో టాప్ సీడ్‌లుగా పోటీలో నిలిచారు. 2025లో మలేషియా, సింగపూర్‌లో జరిగే అంతర్జాతీయ పోటీలకు తెలంగాణ జట్టులో ఎవరు చేరాలనేది ఫలితాలు నిర్ణయిస్తాయి. రాష్ట్ర చాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 29వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు జరుగుతాయి. ఈ అవార్డుల ప్రదానోత్సవానికి తెలంగాణ ప్రభుత్వం సమాచార సాంకేతిక, పరిశ్రమలు, క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, రామన్ మెగసెసే అవార్డు గ్రహీత మరియు జాతీయ బాలల హక్కుల కమిషన్ మాజీ చైర్‌పర్సన్ డా.శాంత సిన్హా హాజరవుతారు.

# స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ 15 కోట్ల ఎన్.సి.డి ల కేటాయింపు ఆమోదం...

Standard Capital Markets Limited

సోమాజిగూడ/మేజర్ న్యూస్: స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్, ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ , ప్రైవేట్ ప్లేస్‌మెంట్ ద్వారా 15 కోట్ల నాన్-కన్వర్టబుల్ డిబెంచర్స్ కేటాయింపును బోర్డు ఆమోదించినట్లు ప్రకటించింది.కంపెనీ ఇప్పటికే 5 బిలియన్ల విలువైన ఎన్.సి.డిల జారీకి ప్రారంభం చేసి, ఇప్పటివరకు 1.3 బిలియన్లను సమీకరించింది. ఈ నిధులను కార్యకలాపాల విస్తరణ, సామర్థ్య పెంపు, మరియు వృద్ధి లక్ష్యాలకు మద్దతుగా వినియోగించనుంది.మేనేజ్‌మెంట్ ప్రకటన: "ఈ ఎన్.సి.డిల విజయవంతమైన జారీ మా వ్యాపార నమూనాపై పెట్టుబడిదారుల విశ్వాసానికి నిదర్శనం. వృద్ధి దిశగా మా నిరంతర కృషిలో భాగంగా, మేము వినియోగదారులకు మరియు వాటాదారులకు దీర్ఘకాలిక విలువను అందించడానికి కట్టుబడి ఉన్నాము." బోర్డు 50,000 వరకు సెక్యూర్డ్, అన్‌లిస్టెడ్, రీడీమబుల్ ఎన్.సి.డి లను ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విడతల్లో జారీ చేయడానికి అనుమతి ఇచ్చింది. ఈ నిధులను వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, వ్యూహాత్మక విస్తరణ, మరియు అప్పుల తగ్గింపుకు ఉపయోగించనుంది.స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ ఈ జారీ సంస్థ స్థిరమైన వృద్ధి మార్గానికి సహాయపడుతుందని నమ్ముతోంది.

# విప్రో కో-సీఈఓ సుందరరామన్ గణపతిరామన్ రచన ఎంబాసుడ్ ఇంప్రింట్స్‌కు విశేష ఆదరణ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: విప్రో కో-సీఈఓ సుందరరామన్ గణపతిరామన్ రాసిన పుస్తకం 'ఎంబాసుడ్ ఇంప్రింట్స్ నాయకత్వంపై చర్చలకు కొత్త దారులు చూపుతూ విశేష ఆదరణ పొందుతోంది. ఈ పుస్తకం, గ్లోబల్ బిజినెస్‌లో గణపతిరామన్ యొక్క 30 సంవత్సరాల అనుభవాల సమాహారంతో, నాయకత్వం, ఆవిష్కరణ, మరియు నిర్ణయాత్మక వ్యూహాలపై విలువైన మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. గత వారం విడుదలైన ఎంబాసుడ్ ఇంప్రింట్స్ అమెజాన్ "హాట్ న్యూ రిలీజెస్" బిజినెస్ %d% ఎకనామిక్స్ విభాగంలో 14వ స్థానంలో నిలిచింది. పరిశ్రమ నాయకులు, ఎగ్జిక్యూటివ్‌లు, మరియు పాఠకుల నుంచి ఈ పుస్తకంలోని ప్రాథమిక జ్ఞానం, వ్యూహాత్మక దృష్టికి ప్రశంసలు లభించాయి.26 వర్కీల్లతో, పుస్తకం పాఠకులను నాయకత్వ లక్షణాలను అర్థం చేసుకోవడానికి మరియు వ్యక్తిగతంగా మెరుగుపర్చుకునే దిశగా ప్రేరేపిస్తుంది. సుందరరామన్ గణపతిరామన్ నాయకత్వ నైపుణ్యాలను మెరుగుపరచాలనుకునే ప్రతి వ్యక్తికి ఈ పుస్తకాన్ని చదవాలని సిఫార్సు చేశారు.ఎంబాసుడ్ ఇంప్రింట్స్ ' ప్రేరణ, ఆవిష్కరణ, మరియు విజయవంతమైన నాయకత్వం కోసం ఒక మార్గదర్శక రచనగా నిలుస్తోందన్నారు

# బెదిరించి సెల్ ఫోన్ లాక్కెళ్లిన దుండగులు

హయత్‌నగర్, మేజర్‌న్యూస్: ఓ వృద్దుడిని కొంత మంది దుండగులు బెదిరించి సెల్‌ఫోన్‌లాక్కెళ్లిన ఘటన గురువారం ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచాల మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన కుకుడాల మాధవరెడ్డి అనే వృద్ధుడు పశువుల దాణా కోసం ఎల్బీనగర్ సమీపంలోని బైరామల్‌గూడకు వచ్చాడు. దాణా కొనుగోలు చేసి తిరుగు ప్రయాణంలో సాగర్ రింగ్?రోడ్డు వద్ద రోడ్డు దాటుతుండగా ముగ్గురు గుర్తు తెలియన దుండగులు ఆటోలో వచ్చి అతడిని చుట్టుముట్టారు. బెదిరించి సెల్‌ఫోన్‌లాక్కెళ్లారు. వృద్ధుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# భారత మాజీ ప్రధాని దివంగత వాజ్‌పేయి విగ్రహానికి నివాళులు అర్పించిన బి.జె.పి. సీనియర్ నేత గోవిందరాతి



అబిడ్స్‌జోన్ ఇన్‌చార్జీ,మేజర్‌న్యూస్:భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్‌పేయి 100వ జయంతిని పురస్కరించుకుని బుధవారం జియాగూడ బల్దియా కాలనీలోగల వాజ్‌పేయి విగ్రహానికి బి.జె.పి. సీనియర్ నేత గోవిందరాతి విచ్చేసి, వాజ్‌పేయి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బి.దర్శన్‌తోపాటు పలువురు బి.జె.పి. నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీలోకూడ గోవిందరాతి పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో అంగరంగా వైభవంగా మండల పడిపూజ







జవహర్ నగర్, మేజర్‌న్యూస్ : జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం ఆలయ కమిటి చైర్మన్, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, అయ్యప్ప స్వామి మాలదారుల ఆధ్వర్యంలో మండల పూజ అంగరంగా వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జామున 5 గంటలకు గణపతి హోమం, అయ్యప్ప అష్టాభిషేకాలు జరిగాయి. 18 బంగారు తాపడం మెట్లకు పూలు పండ్లు, దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో మండల మహ పడిపూజ కార్యక్రమాన్ని జరిపించారు. సహస్రనామాలతో పూజించారు. స్వాముల శరణఘోషలు, భక్తి భజన కిర్తనలు, పేటతుల్లి ఆటలతో ఆప్రాంతమంతా మారుమ్రోగింది. అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. భజన బృందం సదాచారి గురుస్వామి, బ్రహ్మాచారి గురుస్వాములు పాడిన పాటలు భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. ఈసందర్భంగా అయ్యప్ప మహ పడి పూజకు మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్, కార్పోరేటర్లు హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజానంతరం భిక్ష (అన్నప్రసాద) కార్యక్రమాన్ని మేయర్, ఆలయ చైర్మన్, డిప్యూటి మేయర్ ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్లు, ఆలయ ప్రధాన కార్యదర్శి జమాల్‌పూర్ నవీన్‌కుమార్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్, నాయకులు మల్లేపూల శ్రీకాంత్‌యాదవ్, జిమ్మల దేవేందర్‌రెడ్డి, రెడ్డిశెట్టి మహేష్ గుప్త, చందర్‌రావు, నరేందర్‌నేత, కోట శ్రీనాథ్‌గుప్త, మాధవ్, కిరణ్, భిక్షపతి, సింగన్న బాలరాజ్‌పటేల్, స్వాములు పూజారి రాజు, కోట్ల చెన్నారెడ్డి, రంగ శ్రీమాన్, సిద్దేశ్వర గురుస్వామి, శ్రీశైలం గురుస్వామి, నరేష్ గురుస్వామి, సంతోష్‌గౌడ్ గురుస్వామి, సుధాకర్‌గౌడ్ గురుస్వామి రాజశేఖర్ గురుస్వామి, ఉడుత సంతోష్ గురుస్వామి, కిట్టు, రావులపల్లి వసంత, బుడిగే సవితగౌడ్, రెడ్డిశెట్టి నాగరాణి, రెడ్డిశెట్టి రాధిక, ఎడ్ల నవీనరెడ్డి, రావుల వనిత, మౌనికరెడ్డి, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసిన డీసీఎం పార్కింగ్ స్టాండ్స్ అసోసియేషన్ సభ్యులు



కొంపల్లి మేజర్ న్యూస్ : పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బి.ఎం.ఎస్ గాంధీనగర్, కొంపల్లి డీసీఎం పార్కింగ్ స్టాండ్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిశారు. గాంధీ నగర్ లో డీసీఎంల పార్కింగ్ కోసం స్థలం కేటాయింపుతో పాటు కొంపల్లి పార్కింగ్ చేసి ఉన్న డీసీఎం లకు ట్రాఫిక్ పోలీసులు ఫోటోలు తీసి చలాన్ లు పంపిస్తున్న సమస్యలను పరిష్కరించాలని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ డీసీఎం డ్రైవర్ల, సమస్యలు తనకు తెలుసని జీడిమెట్లలోని ట్రాక్ పార్కింగ్ సమస్య పరిష్కారంలో భాగంగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ స్థలాన్ని కేటాయింపచేసి శాశ్వత పరిష్కారం చూపామని, అదేవిధంగా త్వరలోనే గాంధీనగర్, కొంపల్లి డీసీఎం పార్కింగ్ సమస్యలను కూడా పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా కొంపల్లిలో డీసీఎం పార్కింగ్ సమస్యకు శాశ్వతంగా పరిష్కరించడంలో భాగంగా కొంపల్లి ఫ్లైఓవర్ వద్ద వాహనదారులకు ఇబ్బంది కలగకుండా పార్కింగ్ కోసం అనువైన స్థలాన్ని పరిశీలించాలని ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బి.ఎం.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వారాల సమ్మయ్య యాదవ్, కొంపల్లి అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున్, పలువురు డీసీఎం ఓనర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# 28న ఘనంగా రతన్ నావెల్ టాటా 86వ జయంతి వేడుకలు

## తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ :తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 28న ఉదయం 10 గంటలకు బొగ్గులకుంట , అబిడ్స్ లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ప్రపంచ వ్యాపారవేత్త, మేధావి రతన్ నావెల్ టాటా 86వ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నట్టు కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక పత్రిక ప్రకటనలు లో తెలిపారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ హెచ్ ఓ డి ప్రొ. వై . జహంగీర్, ఎక్సెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ సి .భాస్కర్ రెడ్డి ,సరోజినీ నాయుడు వనితా మహా విద్యాలయ పీజీ బ్లాక్ ఎంబీఏ హెచ్ ఓ డి డైరెక్టర్ ప్రొ. వీణపాణి, సిఐఎస్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చైర్మన్ మర్కిలి జయరాజ్, రాజా బహదూర్ వెంకట్ రామారెడ్డి మహిళా పీజీ కళాశాల బిజినెస్ మేనేజ్మెంట్ డైరెక్టర్ ప్రొ. రేణుక సాగర్ కు రతన్ టాటా ఎక్సలెన్సీ అవార్డు 20 24 ను మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త ఎస్ డి ఎస్ ఎం సి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ బండారి దయానంద్ యాదవులకు ఉద్యోగ పతి అవార్డు 2024 అందజేయనున్నట్లు తెలిపారు .

ఈ కార్యక్రమంలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొ. ఇటికల పురుషోత్తం ,శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. ఉమేష్ కుమార్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి చంద్రకుమార్, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యదర్శి ప్రొ. శ్రీరామ్ వెంకటేష్ లు పాల్గొని ప్రసంగిస్తారనీ అన్నారు .ఈ సందర్భంగా నగరంలోని ఎంబీఏ కళాశాల విద్యార్థినులకు రతన్ టాటా జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేయనున్నట్లు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ పేర్కొన్నారు.


# ఘనంగా...అయ్యప్ప స్వామి పడి పూజ





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని మహాత్మాగాంధీ నగర్ లో బాలస్వామి వారి సన్నిధానంలో అయ్యప్పస్వామి పడి పూజ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హాజరైనారు. స్వామియే శరణం అయ్యప్ప...శరణు శరణు అంటూ భక్తుల శరణు ఘోషలతో ఆ ప్రాంతం మార్మోగిం ది. ఈ సందర్భంగా ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడింది. పడిపూజ తర్వాత స్వాములు తీర్థప్రసాదం స్వీకరించారు.అనంతరం నిర్వాహకులు, స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత నందికంటి శ్రీధర్ హాజరై అయ్యప్పస్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరిపై అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యా త్మిక చింతన అనేది మానవుడిని సన్మార్గంలో నడిపిస్తుందన్నారు. సాటి మానవుడి పట్ల దయ,సేవ చేయాలన్న ఆర్ద్రత ఏర్పడుతుందన్నారు. కార్యక్రమ నిర్వాహకు డు బాలస్వామిని,నందికంటి శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గురు, కన్నె అయ్యప్ప స్వాములతో పాటు నాయకులు వంశీ ముదిరాజ్, నాగరాజు రాందాస్, మదన్, కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాల ఐక్యమత్యంతోనే కాలనీల అభివృద్ధి : ఎమ్మెల్యే వివేకానంద




కొంపల్లి మేజర్ న్యూస్ : సంక్షేమ సంఘాలు ఐక్యమత్యంతోనే ఉంటూ కాలనీ అభివృద్ధికై పనిచేయాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సూచించారు. గురువారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ జై శ్రీరామ్ నగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ముందుగా నూతన కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి బాధ్యత అటు అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు ఇటు సంక్షేమ సంఘాలకు ఉన్నట్లయితే కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు ఎస్.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వేణు ముదిరాజ్, కోశాధికారి ఏ.రాము ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యు.సాయి, వేణు గోపాల్, లోకేష్ రెడ్డి, గడ్డం రాంబాబు, బిక్షపతి చారి, బ్రహ్మయ్య, కోటేశ్వర్ రావు, రమేష్, గంగారాం, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ :వంగవీటి మోహనరంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కాపు కులం కోసం నిరంతరం పరితపించిన మంచి వ్యక్తి మోహనరంగా అని కూన శ్రీశైలం గౌడ్ కొనియాడారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజవర్గం పరిధిలోని హెచ్ఎంటి కాలనీ శ్రీ నల్ల పోచమ్మ గుడి వద్ద వి.ఎం.ఆర్ కాపు సేవ సమితి, కాపు సేవ సమితి ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పక్షపాతి వంగవీటి మోహన రంగా అని అన్నారు. రానున్న రోజుల్లో వంగవీటి జయంతి, వర్ధంతి పట్టణ చౌరస్తాలో నిర్వహించడం ద్వారా వారి యొక్క గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయొచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శశిధర్ రావు, వి.ఎం.ఆర్ కాపు సేవా సమితి అధ్యక్షులు లింగ రవి, కాపు సేవా సమితి అధ్యక్షులు రామచంద్ర రావు ఉపాధ్యక్షులు విల్ల మూర్తి, మాజీ అధ్యక్షులు ఏసుబాబు, తోట రామ్మోహన్, సత్యనారాయణ, నవీన్, సనక వెంకట్, జగన్మోహన్, ఏవి రావు, సుబ్రహ్మణ్యం, కిషోర్, కోటేశ్వరరావు, టెంపుల్ సత్యనారాయణ, సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సీఎం ఆర్ ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. సీఎం ఆర్ ఎఫ్ ద్వారా వినాయక్ నగర్ కు చెందిన మల్లయ్యకు రూ 60,000 ఎల్లమ్మకు రూ.48,000 మంజూరైనాయి. సంబంధించిన ఎల్ ఓ సి పత్రాలను గురువా రం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు చేతులు మీదుగా బాధితుల కుటుంబ సభ్యులకు అందజేశారు.

# శతవసంతాల సిపిఐకు నేతల రెడ్ సెల్యూట్ ..

## అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన కామ్రేడ్ ప్రేమ్ పావని




హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సత్యనారాయణ రెడ్డి భవన్ ముందు సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ ప్రేమ్ పావని అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులు కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలను, సాధించిన విజయాలను వివరిస్తూ పాడిన పాటలు ప్రజలను ఆకర్షించాయి. నారాయణగూడలో రోడ్డుపై ఏర్పాటుచేసిన జెండాలు,స్టేజ్ అలంకరణ ప్రజలను ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ మాట్లాడుతూ .. భారత కమ్యూనిస్టు పార్టీ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అనేక మిలిటెంట్ పోరాటాల నిర్వహించిందన్నారు. ఆనాటి ప్రభుత్వం మీరట్, కాన్పూర్ కుట్ర కేసులను కమ్యూనిస్టు పార్టీ నాయకులపై పెట్టి అక్రమంగా జైల్లో నిర్బంధించారు. అయినా మొక్కవోని ధైర్యంతో కమ్యూనిస్టు పార్టీ నాయకులు పార్టీ విస్తరణ కోసం దేశవ్యాప్తంగా ఉన్న యువతను చేరదీసి, సంపూర్ణ స్వాతంత్రం కావాలనే డిమాండ్ తో చైతన్యపరిచి ఉద్యమాన్ని విస్తృతం చేయడం జరిగిందన్నారు. విద్యార్థి, యువజన, కార్మిక, రైతు ,మహిళా , సాంస్కృతిక ఉద్యమ సంస్థలకు దిశా నిర్దేశం చేసి ప్రజలను కూడగట్టి పాలకవర్గంపై సమరశీల పైన పోరాటాలను సాగించిందని వెలిగిత్తారు. పశ్చిమబెంగాల్, కేరళ ,తెలంగాణ వంటి రాష్ట్రాల్లో జరిగినటువంటి భూ పోరాటాలు దేశవ్యాప్తంగా ప్రజాధరణ పొందాయి. కోట్లాదిమంది ప్రజలకు భూములను పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని కొనియాడారు. సంస్థానాల్లో కొనసాగుతున్న రాచరిక పరిపాలనను అంతమొందించి. ప్రజాస్వామ్య పరిపాలనకై సాగిన పోరాటంలో వేలాదిమంది కమ్యూనిస్టులు తమ జీవితాలను ధారపోశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన యుద్ధరంగంలో సాధారణ ప్రజలను సాయుదులుగా మలిచి నిరంకుశ రాచరిక వ్యవస్థను రద్దు చేయించిన చరిత్ర సిపిఐ ఉన్నదని తెలిపారు. శ్రమజీవులు కష్టించి పనిచేసిన కనీస వేతనం లేని పరిస్థితిలో అనేక కార్మిక ఉద్యమాలను నిర్మించి హక్కుల సాధనలో ముందు నిలబడ్డది. ఇలాంటి మహోన్నతమైన చరిత్ర గల కమ్యూనిస్టు పార్టీ శతాబ్దిఉత్సవాలను సంవత్సరం పాటు వివిధ పద్ధతుల్లో నిర్వహించి తిరిగి ప్రజల్లో గత పూర్వవైభవాన్ని తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగించాలని శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ .బాలరాజు, మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఎన్ జ్యోతి,సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు స్టాలిన్, కమతం యాదగిరి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి వెంకటేశం , చందు నాయక్, పర్వతాలు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, ఉప్పలయ్య ,లక్ష్మి నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పడాల నలిని నేర్లకంటి శ్రీకాంత్ చంద్రమోహన్ గౌడ్, సలీం ఖాన్, మహమ్మద్ సలీం, ఉమర్ ఖాన్, కౌన్సిల్ సభ్యులు చెట్టుకింది శ్రీనివాస్, కొమురెల్లి బాబు, జేరిపోతుల కుమార్ , ఇమ్రాన్,కిషన్,బాలకృష్ణ ,గార నరేష్ ,చైతన్య కళ్యాణ్, నరసింహ, అనిల్, తదితరులు పాల్గొన్నారు. అరుణ పతాకావిష్కరణ అనంతరం హిమాయత్ నగర్ నుండి సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుంభవన్ వరకు ఎర్రజెండాలతో క్రమ శిక్షణతో సిపిఐ కార్యకర్తలు ర్యాలీగా రాష్ట్ర కార్యాలయానికి చేరుకోవడం జరిగింది.

# ఏలూరి హాస్పటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్ : ఎఎస్ రావునగర్ డివిజన్ పరిధి పద్మశాలి టౌన్ షిప్ లోని దమ్మాయిగూడ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఏలూరి హాస్పటల్ ను గురువారం స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పటల్ నిర్వహాకులు కేవలం లాభాపేక్షతో కా కుండా ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తూ వారి మన్ననలను పోందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహేష్ గౌడ్,పిట్టల నరేష్ ముదిరాజ్.హస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ భానుచందర్,ఇతర వైద్యులు పాల్గోన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్బంగా గురువారం గచ్చిబౌలి లోని ఆయన నివాసంలో కాంగ్రేస్ సినీయర్ నాయకులు తోటకూర వజ్రేష్ యాదవ్,ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి లు మార్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ రాష్ట్ర నాయకులు భూపతిరెడ్డి పాల్గోన్నారు.

# డిసెంబర్ 28 ఇందిరాపార్క్ వద్ద దీక్షతో పాటు ధర్నాను విజయవంతం చేద్దాం

- యాదవుల అభ్యున్నతికి ఏటా 5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి
- యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్
- మంత్రివర్గంతో పాటు నామినేటెడ్ పదవుల్లో యాదవులకు ప్రధాన్యం కల్పించాలి
- సామాజిక వేత్త, విద్యాభిమాని నక్క శ్రీనివాస్ యాదవ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃడిసెంబర్ 28వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే దీక్షతో పాటు ధర్నాను విజయవంతం చేయాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ తెలిపారు. వనస్థలిపురంలో నక్క ఉమేష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్ ల నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేకల రాములు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వదం ఏర్పాటై సంవత్సరం గడుస్తున్నా ఇప్పటి వరకు యాదవులకు మంత్రి పదవితో పాటు నామినేటెడ్ పోస్టుల్లో కెటాయించకపోవడం విచారకరమన్నారు. పాలక ప్రభుత్వాలు యాదవుల అభ్యున్నతికి కృషి చేయకపోవడం, రాజకీయ రంగంలో ప్రాధాన్యత కల్పించకపోవడాన్ని నిర్వహిస్తు ఈనెల 28వ తేదీన హైదరాబాద్ నగరం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న దీక్షతో పాటు ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దీనికి యావత్తు తెలంగాణ యాదవ సమాజం మంతా తరలి రావాలని కోరారు. యాదవుల కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా బడ్జెట్ నిధులలో 5 వేల కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని తద్వారా యాదవుల అభ్యున్నతికి కృషి చేయాలని డిమాండ్ చేవారు. నక్క సోదరులు నక్క ఉమేష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా కూడా మంత్రి వర్గంలో యాదవులకు ప్రాధాన్యం కల్పించపోవడం విచారకరమన్నారు. తెలంగాణ లో అత్యధిక జనాభా కల్గిన యాదవులను విస్మరించడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. యాదవులకు ద





క్కాల్సిన మంత్రి పదవితో పాటు నామినేటెడ్ ఎమ్మెల్సీలుగా నియమించాలని, యాదవులకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించాలని కోరారు. లేదంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తామేంటో నిరూపిస్తామని హెచ్చరించారు. రాబోయే గ్రేటర్ ఎన్నికలలో యాదవుల సత్తా చాటి చెబుతామన్నారు. యాదవుల ను గుర్తించి ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి సర్కార్ మంత్రి వర్గ విస్తరణలో కనీసం రెండు మంత్రి పదవులు, మూడు ఎమ్మెల్సీలు ఇవ్వాలని నక్క సోదరులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యాదవ హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి మల్లేష యాదవ్, తిరుపతి యాదవ్, వెంకటేష్ యాదవ్, హయత్‌నగర్ యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తల్లి మందలించిందని..



హయత్ నగర్, మేజర్ న్యూస్: తల్లి మందలించిందని వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మునుగనూరు గ్రామం వేద విద్యానగర్‌కు చెందిన గంట రాజశేఖర్‌రెడ్డి కొడుకు గంట అరవింద్‌రెడ్డి బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఈ మధ్య కాలంలో ఎక్కువగా ఫోన్ చూడడం, మాట్లాడడం చేస్తున్నాడని, బయట ఎక్కువగా తిరుగుతున్నాడని గమనించిన తల్లి బుధవారం మందలించింది. దీంతో రాత్రి 8.30 గంటలకు ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లాడు. ఎంతకూ తిరిగి రాకపోవడంతో సమీపంలో వెతికి, స్నేహితులు, తెలిసిన వారి వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. దీంతో తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## యువతి మృతికి కారణమైన వ్యక్తికి రిమాండ్



జవహర్ నగర్, మేజజర్‌న్యూస్ (డిసెంబర్ 26) ః దమ్మాయిగుడ మున్సిపల్‌లోని న్యూ భవాని నగర్ కాలనికి చెందిన డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య ఘటనలో జవహర్‌నగర్ పోలీసులు మిస్టరీని చేదించి నిందితుడిని అరెస్టు చేసి గురువారం రిమాండ్‌కు పంపించారు. సీఐ ఎస్ సైదయ్య కథనం ప్రకారం...దమ్మాయిగూడ న్యూ భవాని నగర్ కాలనికి చెందిన పొనగంటి పూర్ణిమ (19) ఈసీఐఎల్‌లోని ఓకళాశాల్లో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. స్థానికంగా నివాసం ఉంటున్న శివరాత్రి నిఖిల్ (21) అనే యువకుడు ప్రేమించాలని, పెళ్లి చేసుకుంటానని లైంగికంగా వేధిస్తున్నాడు. తనకు అలాంటివి ఇష్టం లేదని చెప్పిన వినిపించుకోలేదు. మంగళవారం యువతి కళాశాల నుంచి సాయంత్రం ఇంటికి చేరుకున్న సమయంలో యువకుడు పోన్ చేసి ప్రేమించాలని వేదింపులకు పాల్పడ్డాడు. అతని వేధింపులు తాళలేక 24న సాయంత్రం యువతి బాత్రూంలోకి వెళ్లి యాసీడ్‌ను తాగింది. కడుపు నొప్పితో కేకలు పెడుతున్న యువతిని గమనించిన స్థానికులు నాగారంలోని విజయ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య కోసం ఈసీఐఎల్‌లోని ఆక్సికేర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న నిందితుడు ఇంటి నుంచి పారిపోయాడు. పూర్ణిమ తల్లి హరిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. 4 పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి 24 గంటల్లోనే నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సైదయ్య తెలిపారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్‌లో విద్యుత్ సరఫరా సేవలను అందిస్తున్న మహ్మద్ మాజీదుల్లా ఖాన్‌ను అభినందించిన మీడియా పి.ఆర్.ఓ. రవి యాదవ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లిలోని ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో గత చాలా ఏళ్లుగా విద్యుత్ సరఫరాను అందించే బాధ్యతలను సోసైటీ తరపున తనకు అప్పగించిన విధులను ఎంతో సమర్ధవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏలక్ట్రికల్ విభాగం అధిపతి మహ్మద్ మాజీదుల్లా ఖాన్,అసిస్టెంట్ ఏలక్ట్రికల్ విభాగం అధిపతి జి. శ్రీనివాస్‌రెడ్డిలను ఏగ్జిబిషన్ సోసైటీ మీడియా పి.ఆర్.ఓ. రవి యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు. మహ్మద్ మాజీదుల్లాఖాన్, జి. శ్రీనివాస్‌రెడ్డిలుకల్సి ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రతి నిత్యంతోపాటు ఏగ్జిబిషన్ సోసైటీ తరపున ప్రతి ఏటా జనవరి ఒకటవ తేదినుంచి ఫిబ్రవరి,15వ తేదివరకు నిర్వహించే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో విద్యుత్ సరఫరాకు ఏలాంటి అంతరాయం కలుగకుండా తమవంతు విధులు నిర్వహించి,సోసైటీ ప్రతినిధులనుంచి మంచి ప్రశంసలు అందుకుంటున్నారని రవి యాదవ్ చెప్పారు.

## ఎపిఆర్ క్రిస్టల్ వద్ద రహదారికి మరమ్మతులు చేయండి

వాహనదారులు, కాలనీల వాసులు ఇబ్బందులు తొలగించండి : కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రజలకు ఇబ్బందిగా మారిన రహదారికి మరమ్మతులు నిర్వహించి వాహనదారులు, కాలనీల వాసుల ఇబ్బందులు తొలగించాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి జిహెచ్ఎమ్‌సి అధికారులు, సిబ్బందికి సూచించారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎపిఆర్ క్రిస్టల్ విల్లాస్ వద్ద రోడ్డు గుంతలు పడి వాహ నదారులు ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని తెలుసుకొని గురువారం కార్పోరేటర్ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీలైనంత త్వరగా మరమ్మతుల పనులు పూర్తి చేయాలని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వరవేగంగా పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్ క్రిస్టల్ విల్లా అధ్యక్షులు సత్యనారాయణ, శ్యామ్ సుందర్, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పరుచూరి రామకోటేశ్వరరావు, కొత్తపల్లి గీత తనయుడు అభినయ్ తేజ్ వివాహ మహోత్సవం



### హాజరైన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : పరుచూరి రామకోటేశ్వరరావు, కొత్తపల్లి గీత దంపతుల తనయుడు అభినయ్ తేజ్, మాధవి, కోటపాటి సీతారామరావు పుత్రిక అక్షత వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఫిల్మ్ నగర్ జేఆర్ సీ కన్వెన్షన్ లో జరిగిన ఈ వేడుకలో కేంద్ర, రాష్ట్ర మంత్రివర్యులు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. డిసెంబర్ 25వ తేదీ బుధవారం రాత్రి 12.37 నిమిషాలకు సుముహూర్తంలో అభినయ్ తేజ్, అక్షత వేదమంత్రాల సాక్షిగా వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. అభియన్ తేజ్, అక్షత వివాహ వేడుకలో అతిథులుగా కేంద్ర న్యాయశాఖ మంత్రివర్యులు అర్జున్ రామ్ మేఘ్వాల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మాజీ కేంద్ర మంత్రివర్యులు, బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు హోంమంత్రి వంగలపూడి అనిత, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, రుడా(రాజమండ్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ) ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ పురంధేశ్వరి, విశాఖ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, జీసీసీ ఛైర్మన్ శ్రవణ్ కుమార్, బీజేపీ నాయకులు లక్ష్మణ్, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, రచయిత, ఎంపీ విజయేంద్రప్రసాద్, యాక్టర్స్ వడ్డే నవీన్, తరుణ్, శ్రీకాంత్, నవీన్ చంద్ర, శివ బాలాజీ, డైరెక్టర్స్ దశరథ్, హరీశ్ శంకర్, తదితరులు పాల్గొని నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.

## మీటుయూ ... ఫ్రెష్ మీట్ ఫ్రమ్ యువర్ ఫేవరెట్ లోకల్ మీట్...

▶▶ స్ట్రెయిట్ టూ యువర్ డోర్... ▶▶ ఆన్ లైన్ బిజినెస్‌ను ప్రారంభించిన యువకులు ▶▶ ఉద్యోగం కోసం నిరీక్షించకుండా ▶▶ స్వయం ఉపాధితో యువత కొత్త ఆలోచనలు..





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఉద్యోగం కోసం నిరీక్షించకుండా, స్వయ ఉపాధి రంగాలను ఎంచుకోవాలనే మంచి ఆలోచనలతో కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు...ఈ యువకులు. మల్కాజిగిరి కి చెందిన జి.సాయిత్ తన స్నేహితులతో కలిసి మీటు ఫ్రెష్ మీట్ ఫేవరెట్ లోకల్ స్టోర్, స్ట్రెయిట్ టూ యువర్ డోర్ అనే కాన్సెప్ట్ తో ఆన్ లైన్ వ్యాపారం ప్రారంభం చారు. ఆన్ లైన్ లో ఎగ్స్, ఫ్రెష్ చికెన్ బుక్ చేసిన కస్టమర్లకు వెంటనే డోర్ డెలివరీ (చార్జి లేకుండా) చేస్తారు. అది కూడా మార్కెట్ రేటుతోనే వారు అర్డర్ ఇచ్చిన వాటిని ఇంటి ముంగిటనే అందించాలనే సరికొత్త ఆలోచన తో ఈ మిత్ర బృందం ఆన్ లైన్ బిజినెస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిత్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగు ణంగా ప్రజలు రకరకాల పనులతో బిజీ షెడ్యూల్స్ తో ఉండడంవల్ల, ఆన్ లైన్ లో ఆర్డర్ ఈజీగా మారింది. అర్డర్ ఇచ్చిన, కొద్ది నిమిషాల్లోనే ఎగ్స్, చికెన్ డెలివరీ అందుకోం డి అనే ఆలోచనతో మీటు అనే ఆన్ లైన్ ను తాము ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విని యో గదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన, ఫ్రెష్ చికెన్ ను ప్రజలకు అందించాలనే దృక్పథంతో మల్కాజిగిరి ప్రాంతంలో ఇది ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. యాప్ స్టోర్, గూగుల్ ద్వారా స్కాన్ చేసి వినియో గదారులు కోరుకున్నవి మీటు నుండి పొందవచ్చునన్నారు. మల్కాజిగిరి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఫ్రెష్ చికెన్ ను ఆర్డర్ చేసుకుంటే, డోర్ డెలివరీ కు ఎలాంటి అదనపు అమౌంటు తీసు కోకుండా చికెన్ ను కస్టమర్లకు అందించడం జరుగుతుందని సాయిత్ తెలిపారు.

## బానుప్రకాశ్ కవిత్వం ఆవిష్కరణ



ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :అవధాని అవుసుల భాను ప్రకాష్ రచించిన 'కశ్పి' శ్రమజీవుల చెమటకావ్యం ఆవిష్కరణోత్సవం రవీంద్ర భారతిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా విచ్చేసిన ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో వృత్తులను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. 23 వృత్తులపై, ఆయా వృత్తికారుల శ్రమ జీవన సౌందర్యం వర్ణించేలా భాను ప్రకాష్ రచించిన కశ్పి కావ్యం ఉందని ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య టి గౌరీ శంకర్ మాట్లాడుతూ కశ్పి కావ్యం శ్రమజీవుల కడగండ్లను, వృత్తుల ఘనతను వర్ణించేలా ఉందని ప్రశంసించారు. కశ్పి కావ్యాన్ని ప్రముఖ గీత రచయిత, మౌనశ్రీ మల్లిక్ సమీక్ష చేస్తూ శతాబ్దాల సాహిత్యాన్ని తరచి చూసినా, అన్ని వృత్తులను వర్ణిస్తూ రాసిన మరొక కావ్యం లేదని ఇప్పుడు కశ్పి ఆ స్థానాన్ని భర్తీ చేసిందని కొనియాడారు. అన్ని వృత్తులను, వారి సాదకబాదకాలను ను కవితలుగా మలచిన భాను ప్రకాష్ ను అభినందించారు. కశ్పి కావ్యం శ్రమజీవుల చెమటకు దర్పణం అని, సకల వృత్తుల సమిష్టి సంఘటనమే సమరసత అని అప్పాల ప్రసాద్ పేర్కొన్నారు.కశ్పి కావ్యంలోని కవితలన్నీజీవన వృత్తులను వర్ణించే కవితలని, ఇవి చక్కని ఉపమానాలతో, ఆధునిక కవితా శిల్పంతో ఉన్నాయని కాంచనపల్లి అభివర్ణించారు. కశ్పి కావ్యకర్త అవుసుల భాను ప్రకాష్ మాట్లాడుతూ ఆధునిక సమాజానికి వృత్తుల పట్ల ఏమాత్రం ఆదరణ పెరిగినా, శ్రమైక జీవన సౌందర్యాన్ని గుర్తించినా, తన కావ్యానికి ధన్యత దక్కినట్టేనని పేర్కొన్నారు. మరొక అతిథి దాస్యం సేనాధిపతి మాట్లాడుతూ పద్యం అద్భుతంగా రాసే భాను ఇప్పుడు వచన కవితల సేద్యం చేయడం శుభపరిణామమని కొనియాడారు. కశ్పి ఆవిష్కరణలో భాగంగా కవి సమ్మేళనం, శ్రీ విశ్వభారతి పురస్కార ప్రధానోత్సవం జరిగింది. 25 మంది కవులు శ్రమసంస్కృతిని తెలుపుతూ కవితల గానం చేశారు. కవిత్వ సేద్యం చేస్తూ కులవృత్తులను బ్రతికిస్తున్న ఆరుగురు ప్రముఖ కవులకు శ్రీ విశ్వభారతి పురస్కారాలు అందించారు. పురస్కారాలు పొందిన వారిలో వనపట్ల సుబ్బయ్య, గజ్జల రామకృష్ణ, దాసోజు కృష్ణమాచార్య, చాకలి భూమయ్య, వడ్ల వీరాచారి, కమ్మరి శ్రీనివాసాచారి, కుమ్మరి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. కశ్పి సాహిత్య కార్యక్రమం ఆద్యంతం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో, శ్రీమతి పద్మజారాణి, కవయిత్రి కొండపల్లి నిహారిణి, రామకృష్ణ రాజు, విశ్వపతి, భూమయ్, జ్యోత్స్న, పద్మప్రియ, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేం నరేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ర రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం రేవంత్ రెడ్డి సైన్యం వ్యవస్థాపక అధ్యక్షులు పీఆర్ నాయుడు ఆధ్వర్యంలో రమ్య గ్రౌండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల బడుగు బలహీన వర్గాలకు ఎంతో అండగా ఉండి వారి అభివృద్ధి లక్ష్యంగా వేం నరేంద్ర రెడ్డి ముందుకు సాగారని అన్నారు. అంతటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నళినికాంత్, మణి గౌడ్, లడ్డు సాయి,114డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రంగస్వామి, కార్యదర్శి భార్గవ్, శివ, సతీష్ తదితరులు పాల్గున్నారు.

## సురభి డ్యాన్స్ ఫెస్టివల్‌కు దరఖాస్తుల ఆహ్వానం ...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :శ్రీసురభి అకాడమీ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 29న రోజంతా ఉ.10గం. ల నుండి సా.10గంటల వరకు '10వ సురభీస్ ఇంటర్నేషినల్ మ్యూజిక్ ,డ్యాన్స్ అవార్డు ఫెస్టివల్'ను నిర్వహిస్తున్నారు. కవాడిగూడ ఓల్డ్ కల్పనా థియేటర్ వద్దగల సీజీఓ టవర్స్‌లో ఈ వేడుక జరుగనుందని అకాడమీ డైరెక్టర్ డా.సురభి లక్ష్మీశారద ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. సురభి గురు ప్రజ్ఞా అవార్డులు టీచర్స్‌కు, సురభి ప్రతిభా అవార్డులు స్టుడెంట్స్‌కు అందజేస్తామన్నారు. ఈ వేడుకలో పాల్గొనేందుకు9441618937 నెంబర్‌కు సంప్రదించాలని సురభి కోరారు.

## 'జానపద కళాకారులకు అన్ని సాంస్కృతిక శాఖలు కార్యక్రమాలు ఇవ్వాలి' : డా.కేవీ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో 33 జిల్లాల సంఘం అధ్యక్షకార్యదర్శులను సత్కరించారు. ఈ వేడుకలో రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి, దాత ,సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు, తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ఛైర్మెన్ డా.అలేఖ్యాపుంజాల, తెలంగాణరాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ డా.వెన్నెల గద్దర్, 33జిల్లాల కళాకారులు పాల్గొన్నారు. డా.కేవీ ఈ సందర్భంగా మాట్లాడుతూ జానపద కళాకారుల అకాడమీని ప్రభుత్వం ఏర్పాటుచేయాలని సూచించారు. తమ శాఖల ద్వారా అర్హులైనకళాకారులకు పని కల్పించేలా కార్యక్రమాలను ఇవ్వాలని అలేఖ్య, వెన్నెల గద్దర్‌ను కోరారు. తెలంగాణ సాంస్కృతికశాఖ, దేవాదాయ శాఖసైతం చొరవ చూపితే రాష్ట్రంలోఉన్న కళాకారులకు ఉపాధి కి ఆసరా అవుతుందన్నారు.సారిపల్లి ఆధ్వర్యంలో కళాకారులకు ప్రతినెల ఆర్థిక సహకారం ఇవ్వడం గొప్పదాతృత్వమని కేవీ కొనియాడారు.

## రెసోనెన్స్ విద్యార్థుల అంతర్జాతీయ ప్రతిభ




బంజారాహిల్స్,మేజర్ న్యూస్: రెసోనెన్స్ గ్లోబల్ క్యాంపస్ విద్యార్థులు ఎస్ఏటీ, ఐఈఎల్టీఎస్ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఎస్ఏటీలో అభిజ్ఞ ముక్క 1540/1600 స్కోర్ సాధించగా, ఐఈఎల్టీఎస్‌లో అభిజ్ఞ ముక్క మరియు కైలాష్ నందన్ బీ 8/9 స్కోర్ సాధించారు. మాదాపూర్ గ్లోబల్ క్యాంపస్ విద్యార్థులు MIT, హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో ప్రవేశానికి అర్హత సాధించారు.రెసోనెన్స్ గ్లోబల్ క్యాంపస్, అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలకు ప్రత్యేక శిక్షణతో విద్యార్థులను అంతర్జాతీయ పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తోంది. ఈ విజయాలు రెసోనెన్స్ విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్ర రావు తెలిపారు.



మాజీ సీఎల్పీ నాయకులు కీర్తిశేషులు పి జనార్ధన్ రెడ్డి 17 వ వర్ధంతిని పురస్కరించుకొని పి. జె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పి.జె.ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పి విజయ రెడ్డి గురువారం నుంచి మూడు రోజుల పాటు (26,27,28 డిసెంబర్ 2024) ఈద్గా గ్రౌండ్ ఎమ్మెస్ మక్త ఖైరతాబాద్ లో ఏర్పాటుచేసిన పి.జె.ఆర్ మెమోరియల్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ను టాస్ వేసి ప్రారంభించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. కార్యక్రమం లో నాయకులు మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

## ఆల్వాల్‌లో ఎస్. ఆర్. ఫ్రెష్ చికెన్ మార్ట్‌ను ప్రారంభించిన మాజీ ఎంఎల్ఏ మైనం పల్లి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ పాత ఆల్వాల్ లోని అంబెద్కర్నగర్ లో ఎస్. ఆర్. చికెన్ మార్ట్ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ ఆహ్వానం మేరకు గురువారం హాజరై స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాత్, నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనం పల్లి హన్మంతా రావు మాట్లాడుతూఅంబెద్కర్ నగర్ ప్రాంత వాసులకు అందుబాటులో చికెన్ సెంటర్ ను ప్రారంభించినదులకు శ్రీనివాస్ రెడ్డి ని ఆయన అభినందించారు. శుభ్రతను పాటిస్తూ నాణ్యమైన కోడి మాంసాన్ని అందించి వినియోగదారుల మన్ననలను పొందుతూ అభివృద్ధిలోకి రావాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, సి. ఎల్. యాదగిరి, సంతోష్ రెడ్డి, నాగేశ్వర్ రావు,బలవంత రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,, శ్రీ శైలం యాదవ్, చికెన్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్యవైశ్య క్యాలెండర్ ఆవిష్కరించిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మాదాపూర్ ఆర్య వైశ్య సంఘం నూతన ఆంగ్ల సంవత్సరం 2025 క్యాలెండర్ ను సీనియర్ నాయకుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం మాదాపూర్ అధ్యక్షులు శ్రీ కె బాలరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీ కొండూరు మురళి , కోశాధికారి దొడ్ల సుధాకర్ , వ్యవస్థాపకులు ట్రస్ట్ సభ్యులు కొత్త అశోక్ కుమార్, గోలి రాజు, బాదం భాస్కర్, బాదం శర్వా లింగం ,సిద్దిలింగం, రాజేందర్, శివ రామ కృష్ణ, వై స్ మూర్తి, దర్శి శ్రీనివాస్, సాయి బాబా చిన్న పరమేశ్ ,నరేష్, తల్లెం నాగరాజు, మారం నరేష్, అరవింద్ కుమార్ ,రామారావు, మధుసూదన్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమకు ప్రతీక క్రిస్మస్.. : ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ..




చార్మినార్, మేజర్ న్యూస్: ప్రేమకు ప్రతీక క్రిస్మస్ పండుగ అని చార్మినార్ ఎమ్మెల్యే జుల్ఫీకర్ అలీ అన్నారు. పెత్ల బుర్జ్ పత్మాస్ ప్రేయర్ హౌస్(చర్చ్) లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సంఘ పెద్దలు బ్రదర్ తిప్పర్తి తిమ్మోతి ఆధ్వర్యంలో బ్రదర్ సల్మాన్ రాజ్ దైవ ఆరాధన, క్రీస్తు పుట్టుక ప్రత్యేక సందేశం వినిపించారు. అనంతరం పాటలు పాడుచు, క్రీస్తును ప్రకటిస్తూ బహిరంగ సువార్త ర్యాలీ నిర్వహించారు. పాపులను రక్షించుటకు యేసు క్రీస్తు పుట్టేనని ఈ మాట నమ్మదగిన పుర్నాంగికారమునకు యోగ్యమైనదని బ్రదర్ తిప్పర్తి తిమ్మోతి అన్నారు. నేనే మార్గం, సత్యం, జీవం అని బైబిల్ లో దేవుడే చెప్పారని ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అందరూ కలిసి ప్రేమ, సమాధానం కలిగి పండగ నిర్వహించుకోవడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహదూర్ పుర చందూలాల్ బరాదరి లో పత్మాస్ ప్రేయర్ హౌస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు.. క్రీస్తు పుట్టుక ప్రత్యేకతను ప్రకటించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా బాల వీర దివస్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మతోన్మాద మూకలు తమ మతాన్ని మార్చేందుకు ఎన్ని హింసలు పెట్టినా తమ గురువుల బోధనలు మరువకుండా, తమ ధర్మాన్న వీడకుండా ప్రాణాలను త్యాగించిన వీర బాలురు. మన చార్ షాహిబ్జాదేలకు వందనాలు.. భారతదేశ భావిపౌరులకు ఈ వీర బాలుర జీవితచరిత్ర స్ఫూర్తిదాయకం అవ్వాలని వీర్ బాల్ దివస్‌ను గుర్తించిన ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు. మతోన్మాద మఘలులు తమ మతాన్ని మార్చేందుకు ఎన్ని హింసలు పెట్టినా తమ గురువుల బోధనలు మరవకుండా, తమ ధర్మాన్ని వీడకుండా ప్రాణాలను త్యాగించిన వీర బాలురు.. మన చార్ షిహిబ్జాదేలకు వందనాలు.. పదవ సిక్కు గురువు. గురు గోవింద్ సింగ్ కుమారులైన జోరావర్‌సింగ్, ఫతే సింగ్‌ల బాల వీర దివస్.. త్యాగాలను స్మరించుకుంటూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో సీతాఫలమండిలో గల గురుద్వార్ ప్రతినిధులు రంజిత్ సింగ్, ప్రతాప్ సింగ్, రాజేందర సింగ్, నికేభాయ్ ఏర్పాటు చేసిన వీరబాల్ దివస్‌లో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్. కన్వీనర్ నాగేశ్వర్ రడెడ్డి, అనిత, వెంకటేష్ గౌడ్, రాము వర్మ, మహేష్, శ్యాంసుందర్, ఆకారం రమేష్, అనూష, చారి శ్రీనివాస్ చారి, ఉపేందర్ యాదవ్, రవీందర్, వినయ్, కరునాకర్, శ్రీనివాస్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

## ఇంటి తాళాలను విరగ్గొట్టి అభరణాలను దొంగిలించిన నిందితులను అరెస్టు చేసిన కాలపత్తర్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇంట్లోనున్న బంగారు అభరణాలను తస్కరించి తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు నిందితులను కాలపత్తర్ పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి 19 తులాల బంగారు అభరణాలను ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఫలక్‌నుమా డివిజన్ ఏ.సి.పి. ఎం.ఏ.జావీద్ తెలిపారు. ఈకేసుకు సంబంధించి ఫలక్‌నుమా డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పూర్తి వివరాలను వెల్లడించారు.....బండ్లగూడలోని మహ్మద్‌నగర్‌కు చెందిన జకీయా సుల్తానా (46),మైలార్‌దేవ్‌పల్లి మొఘల్‌కాలనికి చెందిన కార్ డ్రైవర్ మహ్మద్ అబ్దుల్ సలీమ్‌లుకల్సి ఇంటి తాళాలను విరగ్గొట్టి,బీరువాల్లోనున్న బంగారు అభరణాలను తస్కరించి,తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరిని కాలపత్తర్ పోలీసులు వలపన్ని వారిని పట్టుకుని,వారివద్దనుంచి 19 తులాల బంగారు అభరణాలను ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుని,ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఏ.సి.పి.ఎం.ఏ.జావీద్. తెలిపారు. ఈకేసును సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు అదనపు డి.సి.పి. మహ్మద్ మాజీద్ పర్యవేక్షణలో కాలపత్తర్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఆసిఫ్ ఆధ్వర్యంలో ,ఎస్.ఐ. శ్రీనివాసులు, షేక్ సలీమ్,క్రైమ్ టీమ్‌లు పాల్గొన్నారు.




## మందా జగన్నాధంని పరామర్శించిన హరీష్ రావు, వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరంలోని నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథంని గురువారం మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్ రావుతో పాటుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మందా జగన్నాథంని పరామర్శించిన వారిలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

## నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన నాయకుడు వంగవీటి మోహన రంగా

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు



హైదరాబాద్, మేజర్ న్యూస్:నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన ప్రజా నాయకుడు దివంగత నేత వంగవీటి మోహన రంగా అని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అన్నారు. వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా టెంపుల్ బస్ స్టాప్ లో గల వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా మైనంపల్లి హనుమంత రావు మాట్లాడుతూ నాయకుడంటే నమ్మిన వారికి, ప్రజలకు కష్ట, సుఖాలలో వెన్నంటి ఉన్నవారే నాయకులని ఆ కోవలో దివంగత నాయకుడు వంగవీటి మోహన రంగా ముందు వరుసలో ఉంటారన్నారు.బడుగు బలహీన వర్గాల నాయకున్ని ప్రజలు అభిమానులు నాయకులు ఎప్పటికీ మరువరు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు వంగవీటి మోహన రంగా ప్రజల్లో నిలిచి ఉంటారన్నారు. వంగవీటి మోహన రంగా రాజకీయ జీవితం పేద ప్రజల అభ్యున్నతికి, పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు కృషి చేశారని కొనియాడారు. వంగవీటి మోహన రంగా ధైర్యానికి, సాహసానికి నిలువెత్తు సాక్ష్యం అన్నారు. ఈ తరం నాయకులు వంగవీటి మోహన రంగాను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో.కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు బి బ్లాకు అధ్యక్షులు తూము వేణు, కమిటీ సభ్యులు భరత్, ఎల్ రాజా,డి రంగారావు, గంధం రాజు, ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, రేష్మ, నితీష్ గౌడ్, గిరి నాయుడు, శ్రీధర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# శివరామ్ మిత్రమండలి ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ శివరామ్ ఐదవ వర్ధంతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సీనియర్ జర్నలిస్ట్ శివరామ్ 5వ వర్ధంతి సందర్భంగా శివరామ్ మిత్ర మండలి వారి ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మయూరి లేఅవుట్ ఆశ్రయ ఓల్డ్ ఏజ్ హోమ్ లో అనాథ పిల్లలు, వృద్ధులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివరామ్ మిత్రమండలి మిత్రబృందం మాట్లాడుతూ మా మిత్రుడు సీనియర్ జర్నలిస్టు శివరామ్ అకాల మరణం పొంది మా మధ్య లేకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. వారిని మేము చాలా మిస్ అవుతున్నామన్నారు. అన్నా అని పిలిస్తే నేనున్నానని మా వెంట నిలబడి మాకు సహాయ సహకారాలు అందిస్తూ.. ఎపుడూ చిరునవ్వుతో మమ్మల్ని పలకరించే శివ ఈరోజు మా మధ్య లేకపోవడం మాకు చాలా బాధగా ఉందన్నారు. ఐదు సంవత్సరాలు అయినా వారు ఇంకా మా కళ్ళముందే ఉన్నట్లు అనిపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారుఎక్కడ ఉన్నా వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటుపల్లి వేదిక్, శివరాం మిత్రమండలి అధ్యక్షుడు గుంటుపల్లి వంశీకృష్ణ, సోదరుడు శ్రీనివాస్, నేలపాటి కరుణాకర్, కోటపాటి రమేష్, సోమేపల్లి ఆదినారాయణ, మక్కెన వెంకట్రావు, అక్కినేని సుధాకర్, రాజాచౌదరి కాళపనేని, వెంకట్రావు కొమ్మినేని తదితరులు పాల్గొన్నారు.

# సురభివారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ..చిన్నారులకు భోజన వసతి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : క్రిస్మస్ సంద ర్భంగా బుధవారం సాయంత్రం మల్కాజిగిరికి చెందిన సురభివారధి ఫౌండేష న్ ఛైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని ఆశ్రిత బాయ్స్ హోమ్ లో 40 మంది పిల్లలకు ఒక పూట భోజనాలు పెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వర రావు మాట్లాడుతూ..సురభి వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరా లుగా వివిధ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తు న్నామన్నారు. పేదలకు సేవ చేయడంలోనే తమకు నిజమైన సంతృప్తి లభిస్తుందన్నారు. తమ స్వంత డబ్బులతో పాటుగా పలువురు దాతలు అందచేసే ఆర్థిక సహాయంతో తమ సేవా సంస్థ ద్వారా పేదల కు నిత్యావసర సర కులు, దుస్తులు, దుప్పట్లు, విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ సామాగ్రి, భోజన వసతి ఏర్పా టు వంటి సహాయ కార్యక్రమాలను ముమ్మరం గా కొనసాగిస్తున్నట్లు ఆయన చెప్పారు. మా కార్యక్రమాల నిర్వహణకు సహృదయులైన దాతలు, స్నేహితులు, బంధువులు




ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహాయం అందజే యాలని డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వర రావు కోరారు. నేటి ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన సునీత,వెంకట్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# సందడిగా బుక్‌ఫెయిర్



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ :ఎన్టీఆర్‌స్టేడియంలో బుక్‌ఫెయిర్ సందడిగా సాగుతుంది. పలు విద్యాసంస్థల నుండి పాఠశాల, కళాశాల విద్యార్థులు బుక్‌ఫెయిర్‌ను సందర్శిస్తున్నారు. ప్రముఖ సాహితీకారుల పుస్తకావిష్కరణలు, సాహితీ చర్చలు ప్రతిరోజు జరుగు తున్నాయి. తెలంగాణ జిల్లాల సాహిత్య చరిత్రల చిరుపుస్తకాలు, తెలంగాణ ప్రముఖ కవులు-కావ్యాలు, కేసులా గోర్‌బంజారా కథలు, హైదరాబాద్ స్వాతంత్ర్య పోరాటం అనుభవాలు జ్ఞాపకాలు.. తదిత రపుస్తకాలను తెలంగాణసాహిత్య అకాడమీ స్టాల్‌లో బుక్‌ఫెయిర్‌లో లభిస్తున్నాయి.వ్యక్తిత్వవికాస పుస్తకాలకు బ్రాండ్ నేమ్‌గా ఉన్న బి.నరసిం హారావు పుస్తకాలను బుక్‌ఫెయిర్‌లో ఓ స్టాల్‌లో అందుబాటులో ఉంచారు. పరమహంస యోగానంద(1893-1952) సాహిత్యాన్ని, బోధనలను వ్యాప్తి చేసేందుకు 'యోగదా సత్సంగ్ సొసైటీ ఆఫ్ ఇండియా' బుక్‌ఫెయిర్‌లో ఓ స్టాల్‌ను ఏర్పాటుచేసారు. సొసైటీ పాఠాలు అధ్యయనం కొరకు ఆసక్తిగల వారినుండి ఈ స్టాల్ నుండి దరఖాస్తులను, వాట్సాప్ గ్రూప్‌ను కూడా సంస్థ ఆహ్వానించడం విశేషం.'మిగిలనవన్నీ ఆలస్యం చేయవచ్చుగాక, కానీ మీ దైవాన్వేషణను మాత్రం ఆలస్యం చెయ్యడానికి వీలులేదు"అని బోధించిన పరమహంస యోగానంద పేర్కొన్న సందేశాన్ని వ్యాప్తం చేస్తున్నామన్నారు నిర్వాహకులు.

## గుమ్మడి విశ్వనాథ్ ఆధ్వర్యంలో మహా పడిపూజ.



హైదరాబాద్/మేజర్ న్యూస్ : నల్లకుంట సత్య నగర్ కమిటీ హాల్ లో గుమ్మడి విశ్వనాథ్ 18వ పడి గురు స్వామి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.మాజీ ప్రధాన పూజారి బ్రహ్మశ్రీ శంక రన్ నంబూద్రి ఆధ్వర్యంలో, డాక్టర్ ఎస్ రాజు గురుస్వామి, పర్యవేక్షణలో ప్రవీణ్ గురు స్వామి బృందం భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆభరణ ఊరేగింపు అభిషేకం పల్లకి సేవ సత్యా నగర్ పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు పూజా కార్యక్రమానికి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్, ఎం సతీష్ చంద్ర గౌడ్, ట్వింకిల్, గుమ్మడి విక్రమ్, దూసరి వెంకట్ గౌడ్, పెంకి మహేందర్, అమర్, అరవింద్, బుద్దు అనేకమంది అయ్యప్ప మాలా దారులు భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ప్రైవేట్ రంగాల్లో ఎస్సి, ఎస్ టీ, బీసీ లకు రిజర్వేషన్లు కల్పించాలి

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, పబ్బతి శ్రీకృష్ణ



హైదరాబాద్ /మేజర్ న్యూస్ :తెలుగు రాష్టాల్లోని అన్ని రకాల ప్రైవేట్ సంస్థ ల్లో, ఎస్సిలకు రిజర్వేషన్లు కల్పించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ తెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రులను డిమాండ్ చేశారు. గురువారం ట్యాంక్ బండ్ లోని, డా. బి ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ, 20 యేండ్ల నుండి ప్రధానంగా బీజేపీ కేంద్ర లో అధికారం లోకి వచ్చిన తరువాతనుండి, నూటికి నూరు శాతం అన్ని ప్రభుత్వ సంస్థ లను, ఉత్తరం భారత వ్యాపార వేత్తలకు అమ్మి వేశారని పబ్బతి ఆరోపించారు. ఎస్సి, ఎస్టీ, బీసీ లకు ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలు లేక ఆత్మ హత్యలు పెరిగిపోయాయని విచారం వ్యక్తం చేశారు. రెండు,తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ రంగాల్లో, రిజర్వేషన్ ఇవ్వాలని, పెరిగిన జనాభ ప్రకారం ఎస్సి ల రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేసారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో ఎస్సి లకు 26 శాతం రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాలని శ్రీకృష్ణ కోరారు.

## పేదలకు ఆహారాన్ని అందించిన యుద్ధవీర్ ముదిరాజ్ కట్ట



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : మచ్చలేని నిజాయితీ కలిగిన రాజకీయాలు నడిపిన భారత మాజీ ప్రధాని, ఆటల్ బీహారీ వాచ్ పాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం ముషీరాబాద్ నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో, బారతీయ జనతా పార్టీ, ఓ బి సి, ఇంట లెక్చువల్ సెల్, కన్వీనర్, ప్రొ. యుద్ధవీర్ కట్ట ఆధ్వర్యంలో క్రీస్మస్ ను పురస్కరించుకొని, పేదలకు పాలు, పండ్లు, బ్రేడ్ లు, ఇతర ఆహారాలను అందించారు. సుమారు 5వందల మంది ప్రజలకు వారు అందించారు. ఈ సందర్భంగా యుద్ధవీర్ మాట్లాడుతూ, మహనీయుల జన్మదినాలు, ఇతర సందర్భల్లో పేదలకు తమకు తోచిన సహాయాన్ని అందించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమం లో ఓ బి సి, రాష్ట్ర నాయకులు, సధానంద్ ముదిరాజ్, సభ్యులు, నందు పాల్గొన్నారు.

# ఉప్పెనలా ఓ భావోద్వేగం..ఆశల కాలం!



ముషీరాబాద్/రవీంద్ర భారతి, మేజర్‌న్యూస్ : రోజువారి పనులు మౌనంగా చేసుకుంటూ పోతున్నసందర్భంలో ఏదో ఒక మైలురాయి ఎదురవుతుంది. పగలు రాత్రిలా కాలం వెంట పండుగలు వచ్చినప్పుడూ దైనందిన జీవితంలో ఓ సందడి మొదలవుతుంది.సంప్రదాయాలు సరే ఆధునికత కాస్త అద్ది గొప్ప సందడి చేస్తాం.పునరావృతం అయ్యేదే ప్రతి అనుభవమూనూ! యేడు పూర్తి అయి కొత్త యేడాదిలోకి చేరిపోయే సందర్భం పెద్దపండుగే. కులాలు,మతాలకు.ప్రాంతాలకు,భాషలకు అతీతంగా ప్రపంచదేశాలన్నీ జరుపుకునే హ్యాపీన్యూయిర్ వేడుకలు గొప్ప ఊపునిస్తాయి కొత్తసంవత్సరపు తొలిరోజుకు!ఈ పరిమళం కొన్నిరోజులు వెంటాడుతాయి.మళ్ళీ కాలవృత్తంలోకి ఒదిగిపోతాం!తెలుగువారు ఎప్పటికప్పుడు రీఛార్జ్ అయ్యేందుకు పండుగలు,సంప్రదాయాలు ఆధ్యాత్మిక వేడుకలు ఎన్నో ఉన్నాయి. అన్నిమతాలకు తమదైన వేడుకలు ఉన్నాయి.ఎన్నోవేడుకల్లో న్యూఇయర్ సెలబ్రేషన్స్ కూడా ఒకటిగా చేరిపోయింది.ఇది 'కాలం' వేడుక! గతం గతః అని సరిచెప్పుకుని ముందున్న కాలం మంచిగా ఉండాలని ఆకాంక్షించడం ఆశగా ముందుకుపోవడమే!మన భావోద్వేగాలకు ఎన్నో ఆధ్యాత్మిక సంప్రదాయ లోకంతీరుగా చెప్పుకునే నీతిసూత్రాలతో సర్దిచెప్పుకుంటాం. ఈ నీతిసూత్రాలను గడిచిపోయిన కాలానికి సంబంధించిన మంచి రోజులకు, చెడుగా సాగిన కాలానికి అన్నింటికి వర్తింపచేస్తాం.ఎంత పెద్ద విషాదమైనా ఎంత మంచి సందర్భాన్నైనా మనం మనలోకి జీర్ణించుకునే రీతి అత్యంత సహజంగా సాగిపోయి మన జీవనస్రవంతిలోకి చేరిపోతుంది.నీటిలోకి రాయి వేసినప్పుడు కాసేపు అలజడి తరంగాలు వస్తాయి.అనంతరం మౌనంగా ఆ రాయి నీటి అడుగుకు చేరిపోతుంది.జీవితంలో ప్రతి సంఘటనా అదేవిధంగా మన అంతరంగంలో,భౌతిక జీవితంపై చేసే ప్రకంపనాలు కొంతకాలం సాగి మన జ్ఞాపకాల్లోకి ప్రతి సందర్భం ఒదిగిపోతుంది. అందుకే సంవత్సం మొదటిరోజు ఎలా తాజాగా నిల్చుంటామో ,సంవత్సరపు చివరి రోజు కూడా అదే ఏమీ అలజడి లేకుండా అలా నిటారుగా నిల్చుండిపోతాం!దేహంలో ఆకలి పుట్టినట్లుగానే మన అనుభావాలు పుట్టి ,మాయమవుతాయి!ఎవ్వరూ ఎవరికి ఏం చెప్పాల్సిన అవసరం లేదు..ఎవరి జీవితంలోంచి వారు కొత్తసంవత్సారానికి కొత్త ప్రణాళికలు వేసుకుంటారు.అన్ని కోరికలు తీరాలని దేవుళ్ళను మొక్కుకుంటారు.భౌతికంగా ఎలా కొత్తదనంపులుముకుంటాయో అంతరంగంలోనూ కొత్త దనాన్ని నింపుకోవాలి!!(తంగె ళ్ళపల్లి కనకాచారి)

## వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ...



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని గురుస్వామి బి.మోహన్ రాజ్ ఆధ్వర్యంలో ఆయన నివా సంలో అయప్ప మహాపడి పూజ కార్యక్రమ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా స్వాములు పాడిన అయ్యప్ప భక్తి పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన కమిటీ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, గత 35సంవత్సరాలుగా ట్రెజరీ ద్వారా వేతనాలు రావడం లేదని నూతన ప్రభుత్వమైన ట్రెజరీ ద్వారా వేతనాలు ఇప్పించాలని పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షుడు పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక టీఎన్జీవో భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యల పట్ల చొరవ తీసుకొని పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ వేణుగోపాలాచార్యుల అధ్యక్షతన నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పసుపులేటి నాగేశ్వరరావు కార్యదర్శిగా ఎం వెంకట్ కోశాధికారిగా భవిరి శెట్టి వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులుగా పసుపులేటి మధుసూదనారావు ఉపాధ్యక్షులుగా శ్రీరాములు ఎం వీరస్వామి కే భీమిరెడ్డి బి మట్టారెడ్డి సహాయ కార్యదర్శిలుగా ఈ ఉపేందర్ ఎన్ వీరామణి వీ నర్సయ్య రాష్ట్ర సంఘ ప్రతినిధిగా ధర్మూరి వెంకటేశ్వర్లు కార్యవర్గ సభ్యులుగా ఎన్ సుమతి సిహెచ్ కేశవులు ఎస్ నరసింహ ఎం రామారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నిక ల అధికారి తెలిపారు. ఈమేరకు పసుపులేటి ఓ ప్రకటనలో తెలిపారు.